# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తూ ఉన్నత విద్య అభ్యసించే ఉద్యోగులకు ఇచ్చే ప్రోత్సాహకాన్ని అయిదు రెట్లు పెంచుతూ కేంద్రం ఇటీవల నిర్ణయం తీసుకుంది.

బి) ఇకపై సర్వీసులో చేరిన తర్వాత మూడేళ్ల డిగ్రీ/ డిప్లొమా పూర్తి చేసిన ఉద్యోగులకు రూ. 10,000, మూడేళ్లకు పైబడిన డిగ్రీ/ డిప్లొమా పూర్తి చేసిన వారికి రూ. 15,000 ప్రోత్సాహకం అందిస్తారు.

సి) ఏడాది వ్యవధి పీజీ డిగ్రీ/ డిప్లొమా పూర్తి చేసిన వారికి రూ. 20,000, ఏడాదికి పైబడిన పీజీ డిగ్రీ/ డిప్లొమా పూర్తి చేసిన వారికి రూ. 25,000 అందిస్తారు.

డి) పీహెచ్‌డీ లేదా సమానమైన కోర్సు పూర్తి చేసిన వారికి రూ. 30,000 ఒకేసారి నగదు ప్రోత్సాహకాన్ని కేంద్రం అందించనుంది. చేసే ఉద్యోగంతో ప్రత్యక్ష సంబంధం ఉన్న డిగ్రీలను చేస్తేనే ఇందుకు అర్హులవుతారు. ప్రభుత్వ సౌజన్యంతో, ప్రత్యేక సెలవు తీసుకుని చేసే డిగ్రీలకు ఇది వర్తించదు.

1) ఎ మాత్రమే  2) ఎ, బి మాత్రమే  3) ఎ, బి, సి మాత్రమే  4) అన్నీ

**2.** ట్రాయ్ గణాంకాల ప్రకారం 2019 జనవరి నెలాఖరు నాటికి దేశంలో టెలికాం ఖాతాదారుల సంఖ్య ఎన్ని కోట్లను దాటింది?

1) 100 కోట్లు  2) 110 కోట్లు  3) 120 కోట్లు  4) 130 కోట్లు

**3.** 2019, మార్చి 20న గోవా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విశ్వాస పరీక్షలో గోవా నూతన ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ఎన్ని ఓట్ల తేడాతో విజయం సాధించారు? (గోవా అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 40 కాగా, ప్రస్తుత అసెంబ్లీలో 36 మంది ఉన్నారు. ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు మరణించగా, మరో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు)

1) 22 - 13  2) 21 - 14  3) 20 - 15  4) 19 - 16

**4.** యాసిన్ మాలిక్ నేతృత్వంలోని జమ్ముకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జేకేఎల్ఎఫ్)ను కేంద్ర ప్రభుత్వం 'చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం'లోని సెక్షన్ 3(1) కింద 2019, మార్చి 22న నిషేధించింది. అయితే ఈ చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?

1) 1967  2) 1977  3) 1987  4) 1997

**5.** ఫిచ్ గ్లోబల్ ఎకనామిక్ ఔట్‌లుక్ ప్రకారం 2019 - 20 ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి ఎంత శాతంగా నమోదు కావచ్చు?

1) 7.2%  2) 7%  3) 6.8%  4) 6.6%

**సమాధానాలు:** 1-4; 2-3; 3-3; 4-1; 5-3.

## అంతర్జాతీయం

**1.** పాకిస్థాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబా. ఈ సంస్థ 2008, నవంబరు 26న ముంబయిపై జరిపిన దాడిని అత్యంత దారుణమైన ఉగ్రదాడి అని ఇటీవల ఏ దేశం 'ఉగ్రవాదం పై పోరు' పేరిట విడుదల చేసిన శ్వేత పత్రంలో అభివర్ణించింది?

1) చైనా  2) అమెరికా  3) బ్రిటన్  4) ఫ్రాన్స్

**2.** 2019 మార్చిలో ఏ ఆగ్నేయాసియా దేశంలో భారీ వర్షాలు, వరదలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి?

1) ఇండోనేషియా  2) ఫిలిప్పీన్స్

3) థాయ్‌లాండ్  4) సింగపూర్



www.eenadupratibha.net

**3.** ప్రపంచ జల దినోత్సవం (మార్చి 22) - 2019 ని ఏ థీమ్‌తో నిర్వహించారు?

1) నేచర్- బేస్డ్ సొల్యూషన్స్ ఫర్ వాటర్ 2) లీవింగ్ నో వన్ బిహైండ్

3) క్లీన్ వాటర్ ఫర్ ఏ హెల్తీ వరల్డ్ 4) వాటర్ అండ్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్

**4.** 2019 మార్చిలో ఏ దేశంలోని డోగోన్ తెగకు చెందిన వారు అక్కడి ఒగోసాగౌ గ్రామంలో నరమేధానికి పాల్పడి తబితల్ పులాకు తెగకు చెందిన ప్రజలను ఊచకోత కోసిన ఘటనలో 134 మంది మరణించినట్లు ఐక్యరాజ్య సమితి వెల్లడించింది?

1) అల్జీరియా 2) లిబియా 3) నైజీరియా 4) మాలి

**5.** ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన మానవ నిర్మిత కట్టడంగా గుర్తింపు పొందిన దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫా భవనంపై ఇటీవల ఎవరి ఫొటోను ప్రదర్శించి ప్రపంచశాంతి దూతగా పేర్కొన్నారు?

1) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2) పాకిస్థాన్ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్

3) బ్రిటన్ ప్రధానమంత్రి థెరిసామే 4) న్యూజిలాండ్ ప్రధానమంత్రి జసిండా ఆర్డెర్న్

**6.** ఫ్రీడమ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సంస్థ గణాంకాల ప్రకారం ఏ దేశంలోని భారత సంతతి ఇళ్లే లక్ష్యంగా గత ఐదేళ్లలో సుమారు రూ. 1279 కోట్ల విలువైన బంగారు నగలు చోరీ అయ్యాయి?

1) అమెరికా 2) బ్రిటన్ 3) పాకిస్థాన్ 4) యూఏఈ

**సమాధానాలు:** 1-1; 2-1; 3-2; 4-4; 5-4; 6-2.

## రాష్ట్రీయం

**1.** డిజిటల్ ఉపకరణాల మాటున జరుగుతున్న అనర్థాల పట్ల మహిళల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో 'సైబర్ రక్షక్' పథకాన్ని తెలంగాణ పోలీసు శాఖ ఎప్పుడు ప్రారంభించింది? (మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన 'షీ' టీంల ఆధ్వర్యంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ 'టాస్క్' సహకారంతో ఎండ్ నౌ ఫౌండేషన్ ఈ పథకాన్ని రూపకల్పన చేసింది.)

1) 2019, మార్చి 17 2) 2019, మార్చి 18 3) 2019, మార్చి 19 4) 2019, మార్చి 20

**2.** నవ్యాంధ్ర రాజధాని అమరావతిలోని నేలపాడులో కొత్తగా నిర్మించిన జ్యుడీషియల్ కాంప్లెక్స్ భవనంలో హైకోర్టు కార్యకలాపాలు ఎప్పటి నుంచి ప్రారంభమయ్యాయి?

(అమరావతి కేంద్రంగా ఇప్పటికే న్యాయపాలన ప్రారంభమైంది. జనవరి నుంచి విజయవాడలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో హైకోర్టు తాత్కాలిక కార్యకలాపాలు నిర్వహించారు.)

1) 2019, మార్చి 18 2) 2019, మార్చి 20

3) 2019, మార్చి 25 4) 2019, మార్చి 27

**3.** ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా ఏపీ, తెలంగాణలోని ప్రధాన నగరాల్లో చెరువులతోపాటు దేశంలోని 25 నగరాల్లో 105 చెరువులను అభివృద్ధి చేయడానికి ఇటీవల ఏ సంస్థ ముందుకొచ్చింది? (కొలంబోలోని ఒక చెరువును కూడా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించింది).

1) రిలయన్స్ 2) విప్రో 3) ఎల్ అండ్ టీ 4) టాటా గ్రూప్

**4.** ఫిలిప్పీన్స్‌లోని అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఇరి) దక్షిణ భారత ప్రాంతీయ కేంద్రాన్ని ఏ నగరంలో ఏర్పాటు చేయనుంది?

1) చెన్నై 2) విశాఖపట్నం 3) బెంగళూరు 4) హైదరాబాద్

**5.** తుపానులు, భారీ గాలుల సమయంలో సెల్ టవర్లు దెబ్బ తిని మొబైల్ సేవలు నిలిచిపోయినా, ఆ ప్రాంతంలోని అన్ని ఫోన్లకు ముందస్తు హెచ్చరిక సందేశాలు క్యూజెడ్ఎస్ఎస్ అనే సాంకేతిక పరిజ్ఞానంతో పంపించవచ్చు. అయితే ఈ పరిజ్ఞానాన్ని ఆంధ్రప్రదేశ్‌కు అందించడానికి ఏ దేశానికి చెందిన ఏషియన్ డిజాస్టర్ రిడక్షన్ సెంటర్ (ఏడీఆర్సీ) ముందుకొచ్చింది?

1) జపాన్ 2) సింగపూర్ 3) చైనా 4) దక్షిణ కొరియా



www.eenadupratibha.net

**6.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) 2019, మార్చి 25న తెలుగు రాష్ట్రాల ఎన్నికల సంఘాలు ఆయా రాష్ట్రాల ఓటర్ల తుది జాబితాలను విడుదల చేశాయి.

బి) తుది జాబితాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 3,93,45,717 మంది ఓటర్లు ఉండగా, తెలంగాణలో మొత్తం ఓటర్లు 2,96,97,279.

సి) ఏపీలో అత్యధిక ఓటర్లు తూర్పు గోదావరిలో, అత్యల్పంగా విజయనగరం జిల్లాలో ఉన్నారు.

డి) ఏపీ ఎన్నికల ప్రధానాధికారి రజత్‌కుమార్. తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి జీకే ద్వివేది.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**సమాధానాలు:** 1-2; 2-1; 3-3; 4-4; 5-1; 6-3.

## ఇతరాలు

**1.** కర్ణాటక గాత్ర సంగీతంలో ప్రసిద్ధి చెందిన విదుషీమణి, దివంగత దామల్ కృష్ణస్వామి పట్టమ్మాళ్ (డీకే పట్టమ్మాళ్) శత జయంతిని ఎప్పుడు నిర్వహించారు?

1) 2019, మార్చి 19 2) 2019, మార్చి 21 3) 2019, మార్చి 23 4) 2019, మార్చి 25

**2.** ఇండియన్ వెల్స్ ఏటీపీ మాస్టర్స్ టైటిల్ - 2019 విజేతగా ఎవరు నిలిచారు? (మహిళల విభాగంలో కెనడా యువ టెన్నిస్ క్రీడాకారిణి బియాంకా ఆండ్రెస్కు విజేతగా నిలిచింది. ఇండియన్ వెల్స్ టైటిల్ నెగ్గిన తొలి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ప్లేయర్‌గా రికార్డుకెక్కింది. బియాంకాకు ఇదే తొలి డబ్ల్యూటీఏ టైటిల్)

1) రోజర్ ఫెదరర్, స్విట్జర్లాండ్ 2) నోవాక్ జకోవిచ్, సెర్బియా

3) డొమినిక్ థీమ్, ఆస్ట్రియా 4) ఫిలిప్ కొహ్ల్‌స్క్రైబర్, జర్మనీ

**3.** ఆసియా ఒలింపిక్ కౌన్సిల్ (ఓసీఏ) అథ్లెట్ల స్టాండింగ్ కమిటీలో ఇటీవల ఎవరు సభ్యత్వం పొందారు?

1) భారత హాకీ మాజీ కెప్టెన్ సర్దార్ సింగ్

2) భారత ఒలింపిక్ సంఘం సెక్రటరీ జనరల్ రాజీవ్ మెహతా

3) హాకీ ఇండియా సెక్రటరీ జనరల్ మహ్మద్ ముస్తాక్

4) పై ముగ్గురూ

**4.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) 2018 - 19 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సీపీఎస్ఈ)ల షేర్ల బైబ్యాక్ (షేర్ల తిరిగి కొనుగోలు) ఆఫర్, శత్రు (ఎనిమీ) షేర్ల విక్రయం ద్వారా ఖజానాకు రూ. 11,300 కోట్లు వచ్చి చేరాయి.

బి) రూ. 11,300 కోట్లలో షేర్ల బైబ్యాక్ ద్వారా సమకూరిన రూ. 10,600 కోట్లు, తొలిసారిగా ఎనిమీ ప్రాపర్టీస్‌ను విక్రయించడం ద్వారా రూ. 700 కోట్లు వచ్చాయి.

సి) 2018 - 19 ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా రూ. 80,000 కోట్లు సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, రూ. 85,000 కోట్లు సమకూరడం గమనార్హం. లక్ష్యాన్ని చేరడంలో షేర్ల బైబ్యాక్, శత్రు షేర్ల విక్రయాలు కీలకంగా మారాయి.

డి) భారత్ నుంచి పాకిస్థాన్, చైనాలకు వలస వెళ్లి, ఏళ్లుగా భారతీయ పౌరసత్వం లేని వ్యక్తులకు చెందిన షేర్లను శత్రు షేర్లుగా పరిగణిస్తున్నారు. 2019 - 20లో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా రూ. 90,000 కోట్లు సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, సి, డి మాత్రమే 4) అన్నీ

**సమాధానాలు:** 1-1; 2-3; 3-1; 4-4.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**